NIZAMABAD EDITION
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్
మంగళవారం 18 ఆగస్టు 2026 సంపుటి : 16 సంచిక : 197 పేజీలు : 8 వెల : 1/-
RNI No. TELTEL/2010/35558
శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి
Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 17 (ప్రజాజ్యోతి)** ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, అర్హత మేరకు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్లు వి. విక్టర్, ఎన్.వై. గిరి, శిక్షణ కలెక్టర్ రవితేజ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 52 ఫిర్యాదులు, అందాయి. ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుదారులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా విచారణ నిర్వహించి, నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో పరిశీలన అవసరమైన అంశాలను స్వయంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను సంబంధిత రికార్డుల్లో నమోదు చేసి, దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలి

- ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించిన బిఆర్ ఎస్ నాయకులు
- కళ్యాణలక్ష్మి సహా పేదల కేసీఆర్ సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎన్నికల హామీ మేరకు కళ్యాణలక్ష్మి లక్ష రూపాయల చెక్ తో పాటు లబ్ధిదారులకు తులం బంగారం తక్షణమే ఇవ్వాలిలి
- ఇందల్వాయి మండలంలోని సుమారు 3000 మంది ఆడబిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వము తులం బంగారం బకాయి
- కేసీఆర్ హయాంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డలకు ?13 వేల కోట్ల ఆర్థిక సహాయం
- మహిళలకు ?2,500, ?500కే గ్యాస్, ఆసరా పెన్షన్ ?4,000 హామీలను అమలు చేయాలిలి
- కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లు, కంటి వెలుగు వంటి పథకాలను ఈ ప్రభుత్వం రద్దు చేసింది.
- కళ్యాణలక్ష్మిపై కోర్టులో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా ప్రకటించాలి
- ఈ ప్రభుత్వం పాలనలో పూర్తిగా వైఫల్యం చెందింది. అందుకు మీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వాఖ్యలు నిదర్శనం
- పేదల సంక్షేమంపై ప్రభుత్వం వెనక్కి తగ్గితే ప్రజా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం

ం ఇందల్వాయి ,ప్రజా జ్యోతి ఆగస్టు 17

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలు, మహిళలు, రైతులు, వృద్ధుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను కూడా నిర్వీర్యం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వము కళ్యాణ లక్ష్మి పథకం రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలను నిరసిస్తూ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం ప్రజల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మహిళలతో కలిసి ఎమ్మార్వో కు ఎంపీడీవో కు - మిగతా2లో



## గాంధారిలో బీఆర్ఎస్ నాయకుల ధర్నా

### కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్

గాంధారి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి)



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను నిలిపివేయడాన్ని నిరసిస్తూ గాంధారి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఆందోళన చేపట్టారు. బాన్సువాడ--కామారెడ్డి ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో సుమారు గంటపాటు రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రభుత్వం నిలిపివేయడాన్ని నిరసిస్తూ ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ లింగంపేటలో ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు ఆయన్ను కామారెడ్డిలోనే హౌస్ అరెస్ట్ చేశారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపేందుకు ప్రయత్నిస్తున్న నాయకుడిని హౌస్ అరెస్ట్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.దీనికి నిరసనగా గాంధారి మండల కేంద్రంలోని బాన్సువాడ--కామారెడ్డి ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నాకు దిగారు. "సీఎం డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేస్తూ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను వెంటనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.ధర్నా కారణంగా ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుమారు గంటపాటు కొనసాగిన ఆందోళన అనంతరం ధర్నా విరమించడంతో రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి.ఈ కార్యక్రమంలో గాంధారి మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో ప్రజల అసంతృప్తి.

**..., బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భూమా రెడ్డి ఆరోపణ.**



**రెంజల్, ఆగస్టు 17(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలం లోని నవీపేట్ - కందుకుర్తి ప్రధాన కూడలి నుండి స్థానిక తాసిల్దార్ కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరి బి ఆర్ఎస్ శ్రేణులు ప్రభుతనికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం లో ఆర్ ఐ కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు భూమారెడ్డి మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు బీమా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను నీరు గార్చే విధంగా కుట్రలు పన్నుతో హైకోర్టు స్టే పేరుతో పథకాలను రద్దు చేయాలని చూస్తున్నారని దీనివల్ల బడుగు బలహీన వర్గాల మహిళలకు అన్యాయం జరుగుతుంది కావున తక్షణం రాష్ట్ర ప్రభుత్వం గత సంక్షేమ పథకాలను కొనసాగించాలని లేనిచో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు డిమాండ్ చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలను కొనసాగించి ప్రజల్లో అనుమానాలకు తావు లేకుండా చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ ఎస్ నాయకులు ఏకార్ పాషా, ఇమ్రాన్ బేగ్,రఫీక్, కాశం సాయిలు,మౌలానా,రాఘవచారి, మధు నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.









## పోచారం ప్రాజెక్టు వద్ద పర్యాటకుల జనసంద్రం

**ఎల్లారెడ్డి /నాగిరెడ్డి పేట్ ఆగస్టు 17(ప్రజా జ్యోతి )** కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం ప్రాజెక్టు వద్ద ఆదివారం పర్యాటకులతో కళకళలాడింది. ఆదివారం సెలవు రోజు కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా కామారెడ్డి, నిజామాబాద్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి కూడా కుటుంబ సమేతంగా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రాజెక్టు వద్ద నీటి నిల్వ, చుట్టూ ఉన్న పచ్చని ప్రకృతి పర్యాటకులను విశేషంగా ఆకర్షించింది. ప్రాజెక్టు కట్టపై పిల్లలతో కలిసి కుటుంబాలు సేదతీరారు. చాలామంది ఫోటోలు, సెల్ఫీలు తీసుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.
మరోవైపు ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న రాతి ప్రాంతాలు, చిన్నపాటి జలపాతం వద్దకు కూడా యువత, మహిళలు మెట్ల ద్వారా దిగి వెళ్లారు. నీటి ప్రవాహం మధ్య రాళ్లపై కూర్చుని ప్రకృతిని ఆస్వాదించారు.

# బీర్కూర్ విద్యార్థిని శివ సేతనకు జాతీయ స్థాయి ఘనత..

**96 శాతం తో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సీటు**



**బీర్కూర్, ప్రజాజ్యోతి, ఆగస్టు 17:** కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలనే పట్టుదలతో బీర్కూర్‌కు చెందిన మల్లెల శివ సేతన ప్రతిభ చాటారు. దేశవ్యాప్తంగా సుమారు 11 లక్షల మంది విద్యార్థులు హాజరైన సీయూఈటీ ప్రవేశ పరీక్షలో 96 శాతం సాధించి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ కోర్సులో హిస్టరీ విభాగంలో సీటు సాధించారు. సివిల్స్ పరీక్షకు సిద్ధమై భవిష్యత్తులో ఐఏఎస్ అధికారిగా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఉన్న శివ సేతన.. సీయూఈటీ ప్రవేశ పరీక్ష కోసం మూడు నెలల పాటు ప్రత్యేకంగా సన్నద్ధమయ్యారు. తక్కువ సమయంలోనే క్రమశిక్షణతో చదివి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో మంచి పర్సంటైల్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. శివ సేతన తల్లిదండ్రులు క్యా కప్పు, మల్లెల అనిత ఇద్దరూ పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చిన్న వయసులోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకున్న ఆమె.. భవిష్యత్తులో సివిల్స్‌లో విజయం సాధించి ఐఏఎస్ అధికారిగా ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. చిన్న వయసులోనే స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని, అందుకు అనుగుణంగా కృషి చేస్తున్న శివ సేతనను పలువురు అభినందించారు. ఆమె ఉన్నత చదువుల్లో మరిన్ని విజయాలు సాధించి, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు.

# దామరాంచలో పిచ్చికుక్కల బెడద.. భయాందోళనలో గ్రామస్తులు





**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 17:** దామరాంచ గ్రామంలో పిచ్చికుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతుండటంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని వీధుల్లో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు ప్రజలను, ముఖ్యంగా చిన్నారులు, పాఠశాల విద్యార్థులు, వృద్ధులను వెంటపడుతుండటంతో బయటకు వెళ్లేందుకు భయపడుతున్న పరిస్థితి నెలకొంది. ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ఇతర పనుల నిమిత్తం రోడ్లపై ప్రయాణించే ప్రజలకు కుక్కల కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. కుక్కలు అకస్మాత్తుగా వెంటపడటంతో పలువురు భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ సమస్యను గ్రామ సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సంచరిస్తున్న పిచ్చికుక్కలను వెంటనే పట్టుకుని, వాటి బెడదను నివారించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ప్రజలు, ముఖ్యంగా చిన్నపిల్లలు మరియు వృద్ధుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కుక్కల నియంత్రణకు తగిన చర్యలు చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి కుక్కల బెడదను అరికట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# నాగుల పంచమి సందర్భంగా ఉచిత ఆవుపాల పంపిణీ

**కన్నయ్య పాల కేంద్రం ఆధ్వర్యంలో 100 లీటర్ల పాలు పంపిణీ.. సభ్యులను అభినందించిన సర్పంచ్ ధర్మతేజ**



**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 17:** నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని బీర్కూర్ మండల కేంద్రంలోని కన్నయ్య పాల కేంద్రం ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉచితంగా ఆవుపాలను పంపిణీ చేశారు. పాల కేంద్రం సభ్యులు కాసుల గజేందర్, రాజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు పండుగ సందర్భంగా సుమారు 100 లీటర్ల ఆవుపాలను ఉచితంగా అందజేశారు. నాగుల పంచమి సందర్భంగా ఆవుపాలను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. పండుగ రోజు ప్రజలకు సేవా కార్యక్రమం నిర్వహించడం ద్వారా కన్నయ్య పాల కేంద్రం సభ్యులు తమ సేవా స్ఫూర్తిని చాటుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా బీర్కూర్ సర్పంచ్ ఆరిగే ధర్మతేజ మాట్లాడుతూ పండుగ సందర్భంగా గ్రామ ప్రజలకు ఉచితంగా ఆవుపాలు అందించడం మంచి కార్యక్రమమని అన్నారు. ప్రజల కోసం సేవా కార్యక్రమాలు చేపడుతున్న కన్నయ్య పాల కేంద్రం సభ్యులు కాసుల గజేందర్, రాజులను ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్‌లో కూడా కొనసాగించాలని కోరారు.ల అనంతరం సర్పంచ్ ధర్మతేజ కన్నయ్య పాల కేంద్రం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాల కేంద్రం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోట్ట గారి రమేష్ వర్ధంతి సందర్భంగా బ్లడ్ డొనేషన్






**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 17 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో చెందిన తెలంగాణ అమరవీరుడు పొట్టిగారి రమేష్ 15వ వర్ధంతి సందర్భంగా రామారెడ్డి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో సర్పంచ్ ప్రవీణ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో స్వచ్ఛందంగా రక్తదాన శిబిరానికి విచ్చేసి రక్తదానం చేసిన 24 మంది వాలంటీర్ లు రక్తదానం చేశారు.పటేండ్ల రాజిరెడ్డి, ఆకుల సుధాకర్ గౌడ్, భూపతి శ్రీనివాస్, దండ బోయిన సంజీవ్ , సౌడం నవీన్ , సౌడం దినేష్ , దుబ్బాక రవి, కడెం బైరు,కామారెడ్డి రవి గౌడ్ ,గాండ్ల రంజిత్, గాండ్ల రాములు, ఎర్ర శీను, చతర బోయిన మహేష్, కందుల ప్రశాంత్, సిహెచ్ వెంకట్ రాజ్, బి ప్రసాద్, కుమ్మరి శంకర్, పందుల నవీన్, లక్ష్మీపతి టెంట్ హౌస్, రాకేష్ కామారెడ్డి, పుట్ట మహేష్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సురేష్ హాస్పిటల్ సిబ్బంది.

**సర్పంచ్ బండి ప్రవీణ్ మాట్లాడుతూ...!**

ఒక యూనిట్ బ్లడ్ డొనేట్ చేసినచో ఒక నిండు ప్రాణాన్ని కాపాడినవారు అవుతామని ఇది జీవితంలో ప్రతి ఒక్కరికి ఉపయోగపడే మంచి కార్యక్రమమని ఇలాగే ముందు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ రక్తదాన కార్యక్రమం పాల్గొనాలని కోరారు. ఉప సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ రక్తం ఎప్పుడు ఎవరికి ఎలా ఉపయోగపడుతుందో ఎవరికి తెలియదు రక్తం దానం ఒక ప్రాణదానం ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన వాళ్ళం అవుతాం అని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు ఇలాంటి కార్యక్రమాలు చురుకుగా పాల్గొని రక్త దానాలు చేసి వేరొక జీవితాన్ని కాపాడాలని కోరారు.

# నాగుల చవితి సందర్భంగా సర్పంచ్ ధర్మతేజ ప్రత్యేక పూజలు



**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 17:** నాగుల చవితి సందర్భంగా బీర్కూర్ మండల కేంద్రంలోని నాగుల అమ్మవారి ఆలయంలో గ్రామ సర్పంచ్ ఆరిగే ధర్మతేజ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగుల అమ్మవారికి పూజలు చేసి గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని సర్పంచ్ ధర్మతేజ ఆకాంక్షించారు. నాగుల చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న గ్రామ ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నాగుల అమ్మవారికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మతేజ, ఆరిగే గాయత్రి, శేఖర్ యాదవ్, శివ యాదవ్, మేకల రాజు, ఈరస్ సాయిలు, శ్రీనివాస్ గౌడ్, కందకుర్తి రంజిత్, నరేంద్ర గౌడ్, గజేందర్, నారం పీరన్న, యమ చిన్న రాములు, మేకల రాములు, మన్విత్ యాదవ్, సాయిలు, పండరి, లంబు సాయిలు, ఇంగు సాయి కృష్ణ, ఇంగురాజు తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి ఇల్లు కూలిన కుటుంబానికి అండగా మేకల విఠల్



**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 17:** ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ఇల్లు కూలి ఇబ్బందులు పడుతున్న బీర్కూర్ గ్రామం 4వ వార్డుకు చెందిన సింగాని నారాయణ కుటుంబానికి స్థానికులు అండగా నిలిచారు. బాధిత కుటుంబానికి మేకల విఠల్ చేతుల మీదుగా సహాయంగా పటిష్టమైన పట్టను అందజేశారు. వర్షాల కారణంగా ఇల్లు దెబ్బతినడంతో నారాయణ కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు వెంటనే స్పందించారు. అవసరమైన సమయంలో కుటుంబానికి సహాయం అందించి, వారికి అండగా నిలిచారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు సామాజిక బాధ్యతతో సహాయం చేయడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు సహాయం అందించిన మేకల విఠల్‌తో పాటు స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలను గుర్తించి మరింత సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరమేష్, వార్డు సభ్యులు మద్నూర్ శంకర్, మేకల రాహుల్, కాలనీ చిన్నారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచి, అవసరమైన సమయంలో సహాయం అందించిన ఉప సర్పంచ్, వార్డు సభ్యులను స్థానికులు అభినందించారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బీమా పథకాలు కొనసాగించాలి

**-- బిఆర్ఎస్ నాయకుల రాస్తారోకో**



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 17 (ప్రజాజ్యోతి)** గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,రైతు బీమా పథకాలను కొనసాగించాలని కోరుతూ రామారెడ్డి బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించి తహసీల్దార్ కి మెమోరండం సమర్పించడం జరిగింది. భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు,కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మరియు ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించాలని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్,రైతు బీమా పథకాలను ప్రభుత్వం రద్దు చేసే ఉద్దేశంతో ఉన్నట్లు ప్రజల్లో ఆందోళన నెలకొంది. కావున ఈ పథకాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగిస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం అందేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి, పోతునూరి ప్రసాద్, పడిగేల శ్రీనివాస్, రవీందర్ రెడ్డి,పోసానిపేట సర్పంచ్ సుద్దాల లింగం, జగదాంబ తండా సర్పంచ్ నందా,పర్వరెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ నర్సారెడ్డి లాగల మహిపాల్, రాజనర్సు,రాజాగౌడ్, రాజేందర్ గౌడ్,రాజేందర్, సంతోష్ రెడ్డి, సాకలి తిరుపతి, టాంకర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి అభివృద్ధికి ప్రత్యేక చొరవ

**-- ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 17 (ప్రజాజ్యోతి)** పెండింగ్ బిల్లుల విడుదల,13 నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ల మంజూరుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి వినతి.ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయడంతో పాటు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి 13 నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేయాలని కోరుతూ ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కకి ఎమ్మెల్యే మదన్ మోహన్ వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నెలకొన్న తక్కువ వోల్టేజ్ సమస్యలు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు, భవిష్యత్‌లో పెరగనున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 13 నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతి పాదనలను ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను త్వరితగతిన విడుదల చేయాలని కోరారు.

**నూతన సబ్‌స్టేషన్ల ప్రతిపాదిత ప్రాంతాలు..!**

గోలి లింగాల గేట్, నాగిరెడ్డిపేట్,గిద్ద, వెల్లుట్ల,ఎల్లారెడ్డి మండలం,సోమార్పేట్, దుర్గం ,గౌరారం (కలాన్), గుర్జాల్,ధర్మారావుపేట్, కుప్రియాల్,తిమ్మాజీవాడి లింగంపల్లి,మెంగారం ఖుర్ద్,ఎమ్మెల్యే మదన్ మోహన్ అందించిన వినతి పత్రంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. పెండింగ్ బిల్లుల విడుదలతో పాటు 13 నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి, త్వరలోనే అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అభివృద్ధి పనులకు నిధులు సాధించేందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ చేస్తున్న నిరంతర కృషి పై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కామారెడ్డి పట్టణంలో ఫోటో స్టూడియో ల బంద్




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 17 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి పట్టణ కేంద్రంలోని ఫోటో స్టూడియో యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 19తారీకు నా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుట కొరకు కామారెడ్డి టౌన్,మండలం ఫోటో,వీడియో, ల్యాబ్ వెల్ఫేర్ అసోసియేషన్ సన్నాహాలు చేస్తున్నారు. కామారెడ్డి చుట్టూ పక్కల ప్రజలకు బంద్ కి సహకరించగలరు అని కామారెడ్డి ఫోటో స్టూడియో అధ్యక్షులు బాలరాజు,ప్రధాన కార్యదర్శి గోపి, పత్రికముకంగా తెలిపారు.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు



**సదాశివనగర్, ఆగస్టు17 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సోమవారం రోజున మహిళలు నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని నాగుల అమ్మవారికి ఆలయంలో భక్తిశ్రద్ధలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. పుట్టలో నాగదేవతకు పాలు పోసి ముక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భక్తులను పలకరించాలని ఇట్టి నాగ పంచమి రోజున నాగదేవతకు పాలు పోసి ముక్కులు తీర్చుకుంటే రాహు,కేతు, సర్ప, కుజ దోషాలు ఉంటే తొలగిపోతాయని సంతానం, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

# విదేశీ కలుపు జాతి మొక్కల నిర్మూలనపై అవగాహన






**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 17 (ప్రజాజ్యోతి)** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆక్రమణ జాతి కలుపు మొక్కలను గుర్తించి నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు.కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఈకో ఫాన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆక్రమణ జాతి కలుపు మొక్కల గుర్తింపు, నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్లు వి. విక్టర్, ఎన్ వై గిరి, అసిస్టెంట్ కలెక్టర్ రవి తేజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఆక్రమణ జాతి కలుపు మొక్కలను అధికారులు, సిబ్బంది గుర్తించి తొలగించారు. ఆక్రమణ జాతి మొక్కల వ్యాప్తిని అరికట్టాలనే సంకల్పానికి ప్రతీకగా ఈకో ఫాన్ సొసైటీ రూపొందించిన 'థంబ్స్ డౌన్' సంకేతాన్ని కార్యక్రమంలో పాల్గొన్న వారంతా ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ..!

ఆక్రమణ జాతి కలుపు మొక్కలు పంటల ఉత్పాదకతను తగ్గించడంతో పాటు స్థానిక వృక్షజాతుల పెరుగుదలను అడ్డుకుంటాయని, జీవ వైవిధ్యానికి హాని కలిగిస్తాయని తెలిపారు. నీటి వనరులు, వ్యవసాయ భూములు, అటవీ ప్రాంతాల్లో వీటి వ్యాప్తిని ప్రారంభ దశలోనే గుర్తించి నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి శాఖ అధికారులు, సిబ్బంది చొరవ చూపాలని సూచించారు. ఆక్రమణ జాతి మొక్కల నిర్మూలన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహించాలని, ప్రజల్లో కూడా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈకో ఫాన్ సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మేట్టు సాయి సంపత్ మాట్లాడుతూ, ఆక్రమణ జాతి కలుపు మొక్కల వల్ల వ్యవసాయం, అటవీ ప్రాంతాలు, నీటి వనరులు, జీవ వైవిధ్యంపై కలిగే ప్రతికూల ప్రభావాలను వివరించారు. వీటి నిర్మూలనకు ప్రభుత్వ శాఖలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈకో ఫాన్ సొసైటీ రాష్ట్ర సమన్వయకర్త తలారి విక్రమ్ తెలంగాణలో సాధారణంగా కనిపించే ప్రధాన ఆక్రమణ జాతి కలుపు మొక్కలను గుర్తించే విధానాన్ని వివరించారు. ప్రతి శాఖ తమ కార్యాలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు నిర్మూలన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం అధికారులు, సిబ్బంది ఆక్రమణ జాతి కలుపు మొక్కల నిర్మూలనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. స్థానిక జీవ వైవిధ్యాన్ని పరిరక్షించేందుకు అవగాహన కార్యక్రమాలను కొనసాగించాలని నిర్ణయించారు.

# టాస్--ఉల్లాస్ కార్యక్రమాల అమలు

**-- జిల్లా స్థాయి సమన్వయ సమావేశం**




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 17 (ప్రజాజ్యోతి)** టాస్--ఉల్లాస్ కార్యక్రమాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో టాస్--ఉల్లాస్ కార్యక్రమాల అమలు, పురోగతిపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి, డీఆర్‌డీఓ, పీడీ మెప్మా, ఓపెన్ స్కూల్ జిల్లా సమన్వయ అధికారి, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ టాస్ ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. 2026--27 విద్యా సంవత్సరానికి టాస్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలను నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన అభ్యర్థులను గుర్తించి ప్రవేశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా రానున్న సెప్టెంబర్ 2026 ఎఫ్ఎల్ఎన్ఏటీ పరీక్షకు అర్హులైన అభ్యాసకులను సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. గతంలో పరీక్షకు హాజరు కాని వారు, ఉత్తీర్ణత సాధించని అభ్యాసకులను గుర్తించి ఉల్లాస్ కార్యక్రమంలో నమోదు చేయాలని తెలిపారు. అక్షరాస్యత అభ్యాస కేంద్రాల ద్వారా క్రమం తప్పకుండా అక్షరాస్యత తరగతులు నిర్వహించి అభ్యాసకులకు అవసరమైన శిక్షణ అందించాలని ఆదేశించారు.టాస్, ఉల్లాస్ కార్యక్రమాల అమలులో సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్యక్రమాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుని జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతంగా సాధించాలని అధికారులను ఆదేశించారు.కామారెడ్డి జిల్లాలో టాస్, ఉల్లాస్ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# కల్యాణ లక్ష్మి పథకాన్ని రద్దు చేసే కుట్రలను విరమించాలి

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కామారెడ్డి నిజాంసాగర్ చౌరస్తాలో భారీ నిరసన



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 17 ప్రజా జ్యోతి** కల్యాణ లక్ష్మి పథకాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా వద్ద సోమవారం నిరసన, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కామారెడ్డి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గూడెం బాలరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గూడెం బాలరాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తున్న కల్యాణ లక్ష్మి పథకాన్ని కొనసాగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు అంశాలను సాకుగా చూపిస్తూ కల్యాణ లక్ష్మి పథకాన్ని రద్దు చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. పేద కుటుంబాల ఆడపిల్లల వివాహ సమయంలో ఆర్థికంగా ఆదుకునే ఈ పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయకూడదని స్పష్టం చేశారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు వివాహ సమయంలో ఆర్థిక సహాయం అందుతోందని, దీంతో ఆ కుటుంబాలకు కొంతమేర ఆర్థిక భరోసా లభిస్తోందని తెలిపారు. ఇలాంటి ప్రజా సంక్షేమ పథకాలను కొనసాగించాల్సింది పోయి వాటిని రద్దు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే తన వైఖరిని మార్చుకుని కల్యాణ లక్ష్మి పథకాన్ని నిరాటంకంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. పథకాన్ని రద్దు చేసే ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని గూడెం బాలరాజు తెలిపారు. పేదల సంక్షేమానికి సంబంధించిన పథకాల విషయంలో ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని కోరారు. కల్యాణ లక్ష్మి పథకంపై ఆధారపడుతున్న కుటుంబాల్లో ఎలాంటి ఆందోళన లేకుండా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని అన్నారు. లబ్ధిదారులకు అందాల్సిన ఆర్థిక సహాయం ఎలాంటి జాప్యం లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతోందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. గతంలో అమలులో ఉన్న సంక్షేమ పథకాలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం వాటిపై ఆంక్షలు విధించడం, రద్దు చేసే ప్రయత్నాలు చేయడం పేద ప్రజలకు నష్టం కలిగిస్తుందని అన్నారు. కల్యాణ లక్ష్మి పథకాన్ని బేషరతుగా కొనసాగించాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజాంసాగర్ చౌరస్తాలో నిర్వహించిన ధర్నా సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కల్యాణ లక్ష్మి పథకాన్ని కొనసాగించాలని, పేద కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చౌరస్తా వద్ద కొంతసేపు నిరసన వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాత హన్మాండ్లు, కొట్టూరి జగదీశ్వర్, గోపిగౌడ్, అంజల్‌రెడ్డి, కమ్మరి లక్ష్మీనారాయణ, అడపా శ్యామ్, శ్యామ్, గణేష్‌గౌడ్, చిందం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. వారితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కల్యాణ లక్ష్మి పథకాన్ని ఎలాంటి షరతులు, ఆంక్షలు లేకుండా కొనసాగించే వరకు ప్రజల తరఫున తమ పోరాటం కొనసాగుతుందని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**కిష్టాపూర్‌లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**



**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 17:** బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో సోమవారం నాగుల పంచమి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో నాగుల అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. నాగదేవతకు పాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

నాగుల పంచమి సందర్భంగా ఆలయ పరిసరాల్లో మహిళలు సంప్రదాయబద్ధంగా ముగ్గులు వేసి పూజలు నిర్వహించారు. నాగదేవతను పూజించడం వల్ల కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగడంతో పాటు సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం. అలాగే రాహు, కేతు, సర్ప, కుజ దోషాల నుంచి విముక్తి లభిస్తుందని భక్తులు విశ్వసిస్తూ నాగదేవతకు పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు.

పండుగ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో భక్తులతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. మహిళలు, చిన్నారులు, గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని నాగదేవతను దర్శించుకున్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు నాగదేవతను ప్రార్థించారు.

# టోల్‌గేట్ వద్ద ఇద్దరు ద్విచక్ర వాహనాల దొంగల అరెస్ట్

**మూడు చోరీ వాహనాలు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**హైదరాబాద్‌లో విక్రయించేందుకు తరలిస్తుండగా పట్టుకున్న భిక్నూర్ పోలీసులు**



**భిక్నూర్, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి)** ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను భిక్నూర్ పోలీసులు అరెస్ట్ చేసి, వారి నుంచి మూడు చోరీ వాహనాలతో పాటు మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. చోరీ చేసిన వాహనాలను హైదరాబాద్‌లో విక్రయించేందుకు తరలిస్తున్న సమయంలో భిక్నూర్ టోల్‌గేట్ వద్ద పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను భిక్నూర్ ఎస్‌హెచ్‌ఓ ఎస్. అనిల్ వెల్లడించారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అరేపల్లి గ్రామానికి చెందిన రస్మాయి రమేష్ రావు, తండ్రి కిషన్‌కు చెందిన గ్లామర్ ద్విచక్ర వాహనం నంబర్ టీ ఎస్16ఈ డి 9299 చోరీకి గురైంది. ఈ నెల 13వ తేదీ రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో రమేష్ రావు అన్న రస్మయ్య రాజు, భిక్నూర్ టోల్ ప్లాజా వద్ద వాహనాన్ని పార్కింగ్ చేసి వెళ్లారు. మరుసటి రోజు ఉదయం సుమారు 5.30 గంటలకు తిరిగి వచ్చి చూడగా వాహనం కనిపించలేదు. చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తులు వాహనాన్ని చోరీ చేసి ఉంటారని భిక్నూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిందితుల కదలికలను గుర్తించారు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు గుర్తించారు.

ఈ నెల 17వ తేదీన చోరీ చేసిన ద్విచక్ర వాహనాలను హైదరాబాద్‌లో విక్రయించేందుకు తీసుకెళ్తున్న సమయంలో భిక్నూర్ టోల్‌గేట్ వద్ద పోలీసులు నిందితులను పట్టుకున్నారు.

**ఇద్దరు నిందితుల అరెస్ట్**

పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో రాజంపేట మండలం శివాయిపల్లి గ్రామానికి చెందిన శివరాత్రి శంకర్, తండ్రి సిద్దరములు, అలాగే అతని సోదరుడు శివరాత్రి కృష్ణ, తండ్రి సిద్దరములు ఉన్నారు. పోలీసుల విచారణలో వీరిద్దరూ కలిసి ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడినట్లు వెల్లడైనట్లు తెలిపారు.

**మూడు వాహనాల చోరీ**

విచారణలో భాగంగా నిందితులు గతంలో పలు ద్విచక్ర వాహనాలను చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. భిక్నూర్ టోల్ ప్లాజా వద్ద ప్యాషన్ ప్లస్ (ఏ పి 10 ఏ పి 0322) వాహనాన్ని, అహ్మద్ కాలేజ్ సమీపంలో గేట్ తాళం పగలగొట్టి గ్లామర్ (టి ఎస్16ఈ డి 9299) వాహనాన్ని, గతంలో బజాజ్ బాక్సర్ (ఏ పి 29సీ7122) వాహనాన్ని చోరీ చేసినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు.

**చోరీ వాహనాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం**

నిందితుల నుంచి పోలీసులు మొత్తం మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు జీవ కీప్యాడ్ మొబైల్ ఫోన్, రెడ్మీ మొబైల్ ఫోన్, గ్లోనీ మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసిన అనంతరం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ద్విచక్ర వాహనాల చోరీ కేసును సాంకేతిక ఆధారాలతో ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన భిక్నూర్ ఎస్ఐ ఎస్. అనిల్‌తో పాటు పోలీసు సిబ్బందిని కామారెడ్డి ఎస్పీ అభినందించారు.

# ప్రజావాణికి అపూర్వ స్పందన..

**--తొలి ప్రజావాణికి 05 దరఖాస్తులు**




**సదాశివనగర్, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి)** మండల ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించేందుకు ప్రభుత్వం మండల స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించింది. ఇందులో భాగంగా సోమవారం సదాశివనగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఎంపీడీవో సంతోష్ కుమార్. అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ. ఎంపీఓ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. తొలిరోజు ప్రజల నుంచి మొత్తం 05 దరఖాస్తులు, ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీవో సంతోష్ కుమార్. తెలిపారు. మండల స్థాయిలో పరిష్కరించగల సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరిస్తామని, జిల్లా స్థాయికి సంబంధించిన సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. నాగుల పంచమి పండగ ఉన్నందున గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కాలేకపోయారని తెలిపారు. వచ్చే సోమవారం నిర్వహించే ప్రజావాణికి మరింత మంది ప్రజలు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజలు ఈ ప్రజావాణి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సంతోష్ కుమార్. సూచించారు.

# తడి హిప్పర్గా గ్రామంలో సాహిత్య రత్న, లోక్ షాహిర్ డాక్టర్. అన్న బహు సాటే 106 వ జయంతి వేడుకలు





**బిచ్కుంద ఆగస్టు 17 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని తడి హిప్పర్గ గ్రామంలో సోమవారం లోక్ సాహిర్ అన్నాభావు సాటె జయతి సందర్భంగా అన్న బహు సాటే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ పెద్దలు మాట్లాడుతూ...,డాక్టర్. అన్న బహు సాటే సామాజిక సమానత్వం,దళితుల హక్కులు, కార్మికుల సంక్షేమం కోసం జీవితంతం పోరాడిన మహానుభావుడని కొనియాడారు. ఆయన రచనలు, పాటలు, ప్రజా చైతన్య కార్యక్రమాలు సమాజంలో అణగారిన వర్గాలకు స్ఫూర్తినిచ్చాయని తెలిపారు.అన్న బహు సాటే ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని విద్య, సామాజిక చైతన్యం, సమానత్వ భావనతో ముందుకు సాగాలని సూచించారు.ఈ



కార్యక్రమంలో తడి హిప్పర్గ గ్రామ సర్పంచ్ అశ్విని సుదర్శన్ కంకర్నె , ఉప సర్పంచ్ అంజలి. గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి జాదవ్.వార్డ్ సభ్యులు, గ్రామ పేదలు గ్రామస్తులు, అన్న బహు సాటే యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# వీధుల్లో కొనసాగించవలసిందిగా గ్రామస్తుల వినతి



**డోంగ్లి ఆగస్టు 17 ప్రజాజ్యోతి** మద్నూర్ మండలం, కామారెడ్డి జిల్లా. విషయం: తడి హిప్పర్గా గ్రామ పంచాయతీ కార్యదర్శి గారిని వీధుల్లో కొనసాగించవలసిందిగా గ్రామస్తుల వినతి పత్రం సంబందించి. గౌరవనీయులైన సార్ గారికి, మేము తడి హిప్పర్గా గ్రామానికి చెందిన గ్రామస్తులము. మా గ్రామ పంచాయతీ కార్యదర్శి గారు ప్రస్తుతం గ్రామ పరిపాలనలో నిర్వహిస్తున్న విధులు, ప్రజల పట్ల వవ్యహరిస్తున్న తీరు మరియు గ్రామ అభివృద్ధి కార్యక్రమాల పట్ల చూపిస్తున్న శ్రద్ధను పరిగణలోకి తీసుకొని ఈ వినతి పత్రాన్ని మీకు సమార్పిస్తున్నాము. మా గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గారు బాధ్యతలు స్వీకరించిన అనంతరం గ్రామ పరిశుభ్రత మరియు పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలపై దృష్టి సారిస్తున్నారు. అదేవిధంగా, గ్రామంలో తలెత్తే మంచినీటి సమస్యలను గుర్తుంచి, వాటి పరిష్కరినికి సంబందిత అధికారులతో సమన్వయం అందించెందుకు కృషి చేస్తున్నారు. అత్యంత ముఖ్యంగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు అర్హత కలిగిన ప్రతి లబ్దిదారుడికి న్యాయబద్ధంగా, నిబందల ప్రకారం అందేలా కార్యదర్శి గారు బాధ్యతగా వ్యవహరిస్తున్నారు. వ్యక్తిగత, రాజకీయ లేదా ఇతర ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రభుత్వ నిభందలకు అనుగుణంగా విధులు నిర్వహించడం మేము అభినందించదగిన విషయంగా భావిస్తున్నాము. అలాగే, గ్రామస్తులు తమ సమస్యలను తెలియచేసినప్పుడు ఓపికగా విని, సమస్య యొక్క స్వభావాన్ని అర్థం చేసుకొని, తన పరిదిలో ఉన్న సమస్యలను పరీక్షరించెందుకు మరియు అవసరమైన సందర్భాలలో సంబందిత అధికారుల దృషిటకి తీసుకెళ్లేందుకు కార్యదర్శి గారు ప్రయతనిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగి విధులను వ్యక్తిగత అభిప్రాయాలను లేదా రాజకీయ ప్రభావాలకు అతీతంగా, ప్రభుత్వ నిబందనాకు అనుగుణంగా నిర్వహించడం ప్రజాస్వామ్య పరిపాలనలో ఎంతో ముఖ్యమైనది. ఒక ఉద్యోగి నిబందనల ప్రకారం, అర్హత ఆధారంగా మరియు అందరికీ సమానంగా వ్యవహరిచడం వల్ల కొంతమందికి అసంతృప్తి కలిగినప్పటికి, అది ఉద్యోగి వీధి నిర్వహణలో తప్పిదంగా పరిగణించకూడదని మా అభిప్రాయం.ల కావున, పంచయతి కార్యదర్శి గారిపై ఎవైన ఫిర్యాదులు అందినట్లైతే వాటిని వాస్తవ పరిస్తితులను, గ్రామస్తుల అభిప్రాయాలను మరియు కార్యదర్శి గారి వాస్తవ పనితీరును సమగ్రంగా పరిశీలించిన అనంతరం మాత్రమే తగిన నిర్ణయం తీసుకోవాలని మనవి చేస్తున్నాము. మా గ్రామ పంచాయతీ పరిపాలన సజావుగా కొనసాగడం. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగడం మరియు ప్రభుత్వ పథకాల ప్రవయోజనాలు నిజమైన అర్హులను చేరడం కోసం ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి గారిని ప్రస్తుత విధుల్లోనే కొనసాగించాలని మేము మనస్ఫూర్తిగా కోరుతున్నాము. ఈ వినతి పత్రం ద్వారా ఎవరిని వ్యక్తిగతంగా విమర్శించడం లేదా ఎవరి పట్టల వ్యతిరేకత వ్యక్తం చేయడం మా ఉద్దేశం కాదు. గ్రామ ప్రజల ప్రయోజనం, గ్రామాభివృద్ధి మరియు పారాదర్శకమైన పంచాయతీ పరిపాలన కొనసాగలనే ఉద్దేశంతో మాత్రమే మా అభిప్రాయాని మీ దృషిటకి తీసుకొస్తున్నాము. అందువల్ల, మా వినతిని సానుకూలంగా పరిశీలించి, ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి గారిని తడి హిప్పర్గా గ్రామ పంచాయతీలోనే కొనసాగించేలా తగిన చర్యలు తీసుకోవాలని గౌరవపూర్వకంగా మనవి చేస్తున్నాము.

# ప్రజావాణికి 19 ఫిర్యాదులు

**అర్జీలను స్వీకరించిన అధికారులు.. సమస్యల పరిష్కారానికి చర్యలు**



**గాంధారి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి వివిధ సమస్యలపై 19 ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీవో రాజేశ్వర్ రావు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన వినతిపత్రాలను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసినట్లు పేర్కొన్నారు.ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు.ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రాజేశ్వర్ రావు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రేణుక చౌహన్‌తో పాటు వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల స్థలాలపై కబ్జా ఆరోపణలు ప్రజావాణిలో బాధితుల ఫిర్యాదు



**గాంధారి, ఆగస్టు 17(ప్రజాజ్యోతి )** బీడీ కార్మికులు కష్టపడి కొనుగోలు చేసిన ఇంటి స్థలాలను కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని బాధితులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు . తమ స్థలాలను పరిరక్షించి, కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.జువ్వాడి గ్రామ శివారులోని సర్వే నంబర్లు 109, 110 పరిధిలోని భూములను 2010లో వెంచర్‌గా ఏర్పాటు చేసి ప్లాట్లుగా విక్రయించినట్లు బాధితులు తెలిపారు. గాంధారి మండలానికి చెందిన సుమారు 300 మంది నిరుపేద బీడీ కార్మికులు తమ కష్టార్జితంతో ప్లాట్లు కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.ఇటీవల కొందరు వ్యక్తులు ఎలాంటి హక్కులు లేకుండానే ఆ స్థలాలను ఆక్రమించి ట్రాక్టర్లతో దుక్కులు దున్ని పంటలు సాగు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా కష్టపడి కూడబెట్టిన సొమ్ముతో కొనుగోలు చేసిన స్థలాలు అన్యాక్రాంతం అవుతుండటంతో ఆందోళన చెందుతున్నామని తెలిపారు.స్థలాలపై సమగ్ర విచారణ చేపట్టి, హక్కుదారులను గుర్తించి న్యాయం చేయాలని అధికారులను కోరారు. అక్రమ కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వినతిపై తహసీల్దార్ రేణుక చౌహన్, ఎంపీడీవో రాజేశ్వర్ స్పందిస్తూ.. సమస్యపై విచారణ చేపట్టి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధితులు లక్ష్మణ్, శ్రీనివాస్, శివ, శ్రీను, శంకర్, సాయిలు, సంతోష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా

--ఈనెల 24న మెగా జాబ్ మేళా

--పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు




**సదాశివనగర్, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డి అసెంబ్లీ ఎమ్మెల్యే మదన్ మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ సోమవారం నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు. ఆవిష్కరించారు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి. అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. జాబ్ మేళాలో 70కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయని,5,000కు పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. గత 10 సంవత్సరాలుగా తన సొంత ఖర్చులతో జాబ్ మేళాలను నిర్వహిస్తూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో తొలిసారిగా కామారెడ్డిలో టాటా జాబ్ మేళాను నిర్వహించినప్పుడు యువత నుంచి విశేష స్పందన లభించిందని గుర్తుచేశారు. ఒక ఇంట్లో ఒకరికి ఉద్యోగం వస్తే ఆ కుటుంబం మూడు పూటలా కడుపునిండా భోజనం చేస్తుంది అనే నినాదంతో నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తున్నామని మదన్ మోహన్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి నిరుద్యోగ యువతీ యువకుడు ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొని తమ భవిష్యత్తుకు మంచి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు.

# ఆర్డీఓ కార్యాలయంలో డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ



**ఎల్లారెడ్డి, ఆగస్టు -17(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి ఆర్డీఓ కార్యాలయంలో ఓటరు జాబితా ముసాయిదా జాబితా ప్రచురణను ఆర్డీఓ ప్రభాకర్ సోమవారం జాబితాను నోటీసు బోర్డుపై ప్రదర్శించారు. ఓటర్లు తమ పేర్లను పరిశీలించుకుని, ఏవైనా తప్పులు, పేరు మార్పులు, చిరునామా మార్పులు లేదా పేరు లేకుంటే సంబంధిత అధికారులకు అభ్యంతరాలు సమర్పించవచ్చని ఆర్డీఓ ప్రభాకర్ తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, చివరి తేదీలోపు దరఖాస్తులు సమర్పించాలని ఆర్డీఓ ప్రభాకర్ తెలిపారు.

# ప్రజావాణిలో 2 ఫిర్యాదులు స్వీకరణ



**ఎల్లారెడ్డి, ఆగస్టు 17(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ప్రతి సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 2 ఫిర్యాదులు వచ్చాయాని ఎంపీడీఓ తాహెరా బేగం అన్నారు. ప్రజావాణి నోడల్ అధికారి తాహెరా బేగం అధ్యక్షత వహించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ఆర్డీఓ ప్రభాకర్ అకస్మాత్తుగా ప్రజావాణిని పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.ఫిర్యాదుదారుల సమస్యలను సానుభూతితో విని, సంబంధిత శాఖలకు వెంటనే పంపాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీడీఓ తాహేరా బేగం, తహసీల్దార్ ప్రేమ్ కుమార్, ఎంపీవో, అన్నిశాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణికి 19 ఫిర్యాదులు

**అర్జీలను స్వీకరించిన అధికారులు.. సమస్యల పరిష్కారానికి చర్యలు**



**గాంధారి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి వివిధ సమస్యలపై 19 ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీవో రాజేశ్వర్ రావు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన వినతిపత్రాలను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసినట్లు పేర్కొన్నారు.ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు.ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రాజేశ్వర్ రావు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రేణుక చౌహన్‌తో పాటు వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రామేశ్వర్ నాయక్‌కు తాన్‌సింగ్ నాయక్ అభినందనలు

మహారాష్ట్ర సీఎం కార్యాలయంలో మర్యాదపూర్వక భేటీ.. లబానా రిజర్వేషన్‌పై చర్చ



గాంధారి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి) మహారాష్ట్ర రాజధాని ముంబైలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సహాయ నిధి చైర్మన్ రామేశ్వర్ నాయక్‌ను లబానా సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు తాన్‌సింగ్ నాయక్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామేశ్వర్ నాయక్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.నాసిక్ కుంభమేళా ఇన్‌చార్జిగా రామేశ్వర్ నాయక్ నియమితులు కావడం పట్ల తాన్‌సింగ్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం లబానా సమాజానికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురు చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా లబానా సమాజానికి రిజర్వేషన్ కల్పించే అంశంపై చర్చ జరిగినట్లు తాన్‌సింగ్ నాయక్ పేర్కొన్నారు.తెలంగాణలో లబానా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై కూడా చర్చ జరిగినట్లు తెలిపారు. సమాజ హక్కుల సాధన కోసం తెలంగాణ వ్యాప్తంగా లబానా ప్రజలు ఐక్యంగా ఉండి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. రిజర్వేషన్‌తో పాటు ఇతర సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ భేటీలో గోతి సాయిమాల్, దేవి సింగ్ రాంచంద్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రోజీవాడిలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో నాగుల పంచమి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఉన్న పుట్ట ఎల్లమ్మ వద్ద నాగుల పంచమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పుట్టకు పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచే గ్రామంలోని మహిళలు, చిన్నారులు, భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయం వద్దకు చేరుకున్నారు. పుట్ట ఎల్లమ్మకు పూజలు నిర్వహించి, పసుపు, కుంకుమ, పూలు సమర్పించారు. అనంతరం పుట్టకు పాలు పోసి నాగదేవతను భక్తిశ్రద్ధలతో పూజించారు. తమ కుటుంబాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని భక్తులు ప్రార్థించారు. నాగుల పంచమి సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో సందడి నెలకొంది. గ్రామంలో తరతరాలుగా కొనసాగుతున్న ఆధ్యాత్మిక సంప్రదాయాలను కొనసాగిస్తూ నాగుల పంచమి వేడుకలను ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. పుట్ట ఎల్లమ్మ వద్ద పూజలు నిర్వహించడం వల్ల తమ కుటుంబాలకు అమ్మవారి ఆశీస్సులు లభిస్తాయని భక్తులు విశ్వసిస్తారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామస్తులు ఏర్పాట్లు చేశారు. భక్తులు క్రమపద్ధతిలో పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులు ఒకరికొకరు నాగుల పంచమి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ల కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, చిన్నారులు, భక్తులు, ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**పుట్టల వద్ద ప్రత్యేక పూజలు.. భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించిన మహిళలు**





**గాంధారి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో నాగుల పంచమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు ఆలయాలకు, పుట్టల వద్దకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నాగదేవతకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.పుట్టల వద్ద నాగదేవతకు పాలు పోసి పసుపు, కుంకుమ, పూలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబ సభ్యులకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని, సంతానం కలగాలని నాగదేవతను వేడుకున్నారు. పలు ఆలయాల వద్ద మహిళల సందడితో పండుగ వాతావరణం నెలకొంది.నాగుల పంచమి రోజున నాగదేవతను పూజించి పాలు పోసి మొక్కులు చెల్లిస్తే రాహు, కేతు, సర్ప, కుజ దోషాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. ఈ నేపథ్యంలో మహిళలు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో నాగదేవత ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

# జినిగల కుంట వద్ద దుర్వాసనతో ప్రజల అవస్థలు

## సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో ఫిర్యాదు





**ఇందల్వాయి:( ప్రజా జ్యోతి ) ఆగస్టు. 17** ఇందల్వాయి మండల కేంద్రం నుంచి ఇందల్వాయి వైపు వెళ్లే బైపాస్ రహదారిలోని జినిగల కుంట వద్ద తీవ్ర దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మాజీ సర్పంచ్ సదానంద్ తెలిపారు. ఈ సమస్యపై సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లి దరఖాస్తు సమర్పించినట్లు ఆయన పేర్కొన్నారు. జినిగల కుంట పరిసర ప్రాంతంలో సాయంత్రం వేళల్లో దుర్వాసన మరింత తీవ్రంగా మారడంతో రహదారిపై ప్రయాణించే ప్రజలతో పాటు స్థానిక నివాసితులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. కుంటకు సమీపంలో ఉన్న ఎమ్మార్వో కార్యాలయం, కోఆపరేటివ్ బ్యాంకు, నివాస గల్లీలకు కూడా దుర్వాసన వ్యాపిస్తోందని చెప్పారు. దుర్వాసనకు కారణమవుతున్న హోటల్ యజమానులు ఇక్కడ చెత్త తీసుకొచ్చి పారేయడం వల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని హోటల్ యజమానులపై చర్య తీసుకోవాలని ఆయన కోరారు అధికారులు వెంటనే పరిశీలించి, అవసరమైన పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యం, రాకపోకలకు ఇబ్బంది కలగకుండా సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని మాజీ సర్పంచ్ సదానంద్ ఎంపీడీవోను కోరారు. సంబంధిత అధికారులు స్థలాన్ని పరిశీలించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆదివాసి నాయకపోడు విద్యార్థులకు కౌన్సిలింగ్‌లో ఇబ్బందులపై ప్రజావాణి లో వినతి.



**ముప్కాల్, (ప్రజాజోతి), ఆగస్టు 17** నిజామాబాద్ జిల్లాలోని ఆదివాసి నాయకపోడు ఎస్టి తెగకు చెందిన విద్యార్థులకు ఉన్నత విద్య ప్రవేశాల్లో వెబ్ ఆప్షన్స్ కౌన్సిలింగ్ సమయంలో ఎంట్రీ పేరుతో ఇబ్బందులు .ప్రతి సంవత్సరం నిజామాబాద్ జిల్లాలోని ఆదివాసి నాయకపోడు విద్యార్థులు టీజీ లా సెట్ , టీజీ ఈది సెట్ మరియు నీట్ కౌన్సిలింగ్ కి వెళ్ళినప్పుడు, వెబ్ ఆప్షన్స్ నమోదు చేసే సమయంలో వారి కులాన్ని ఆన్లైన్ లో అబేయాన్స్ లో పెడుతున్నారని.క్యాస్ట్ సర్టిఫికెట్ క్లియరెన్స్ కోసం కలెక్టర్ ఆఫీసుకు పంపడం వల్ల ఎంట్రీ పేరుతో ఆలస్యమై, మొదటి ఫేజ్ లో మంచి కాలేజీల్లో సీట్లు కోల్పోతున్నారని. చివరి ఫేజ్ లో సీట్లు వచ్చినా సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని. గత 2 సంవత్సరాలుగా ఈ సమస్య నిజామాబాద్ జిల్లా విద్యార్థులకు మాత్రమే వస్తుందని. ఇకపై వెబ్ ఆప్షన్ లో సీటు నమోదు చేసిన వెంటనే అవసరమైతే ఎంట్రీ చేసుకోవాలని. లేదా బోగస్ అని తెలిస్తే ఆ విద్యార్థికి కఠిన శిక్ష విధించాలని సంఘం నాయకులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట శివశంకర్, ముప్కాల్ మండల అధ్యక్షులు కంచు శ్రావణ్, ముప్కాల్ మండల కార్యదర్శి జోషి శేఖర్, లింగన్న, సతీష్, నరసయ్య, సాయన్న,లోలం గంగాధర్, నరేష్,కంచు సుమనా ఆదివాసీ నాయక పోడు సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులకు భోజన సామాగ్రి పంపిణీ.



**ముప్కాల్, ( ప్రజాజోతి ), ఆగస్టు 17** ప్రభుత్వం నుండి అందిన సామాగ్రిని ఈరోజు కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులకు అందజేయడం జరిగింది.ప్రభుత్వం సరఫరా చేసిన 70 ప్లేట్లు, గ్లాసులు, బౌల్స్, స్పూన్లు మరియు కప్పులు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థినులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కొత్త సామాగ్రి రావడంతో విద్యార్థినులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రజావాణికిలో దరఖాస్తుల స్వీకరణ



**బాల్కొండ,(ప్రజా జ్యోతి) ఆగస్టు 17** బాల్కొండ ప్రజావాణికి 5 దరఖాస్తులు బాల్కొండ మండల కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి నోడల్ అధికారి, ఎంపీడీఓ శ్రీ విజయ భాస్కర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ మరియు మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి మొత్తం 5 పంచాయతీరాజ్ 2 ఇరిగేషన్ 1 మరియు విద్య 1 మరియు పోలీసు డిపార్ట్మెంట్1 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు

## ఇందల్వాయిలో ప్రజావాణికి 30 దరఖాస్తులు



**ఇందల్వాయి:( ప్రజా జ్యోతి ) ఆగస్ట్. 17** ఇందల్వాయి మండల కేంద్రంలో ప్రజా పాలనలో భాగంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 30 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇందులో 15 దరఖాస్తులు తహసీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయానికి సంబంధించినవి కాగా, 11 దరఖాస్తులు ఎంపీడీవో కార్యాలయానికి సంబంధించినవి ఉన్నాయి. మరో 4 దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం వచ్చాయి. అదేవిధంగా గంగారం తండా గ్రామపంచాయతీ నిర్మాణానికి సంబంధించి ఒక దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ నిర్మాణానికి సంబంధించిన స్థలం విషయంలో సమస్యలు ఉన్నందున వాటిని త్వరితగతిన పరిష్కరించి పంచాయతీ నిర్మాణానికి మార్గం సుగమం చేయాలని గంగారం తండా గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ అధికారులను కోరారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బాలయ్య, ఎంపీడీవో అనంతరావు, ఏఈ, ఏఈవోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాగుల పంచమి వేడుకల్లో మతసామరస్యానికి ప్రతీకగా మహిళలు





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) ఆగస్టు. 17:** ఇందల్వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్లమ్మ ఆలయం వద్ద నాగుల పంచమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కులమత భేదాలకు అతీతంగా ముస్లిం మైనార్టీ మహిళలు ఆలయానికి చేరుకుని పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆకట్టుకుంది.

అనంతరం హిందూ సోదరీమణులు సాంప్రదాయబద్ధంగా అన్నదమ్ములకు కాళ్లు కడిగి ఆశీర్వాదాలు పొందే కార్యక్రమాన్ని నిర్వహించారు. మతసామరస్యాన్ని చాటేలా హిందూ, ముస్లిం మహిళలు కలిసి నాగుల పంచమి వేడుకల్లో పాల్గొనడం పట్ల పలువురు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. పండుగలు, సంప్రదాయాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు పరస్పర గౌరవం, సోదరభావాన్ని చాటుతాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి నెలకొంది.

# జోర్దార్‌గ కొనసాగిన నాగుల చవితి అన్నదానం





**బాల్కొండ, (ప్రజాజ్యోతి) ఆగస్టు 17** అలకొండ పురి రమ్య నగై: నవబి రావృతా !తత్రేషా తు మహాదేవ శివ ప్రతిష్ఠితా!! (తొమ్మిది ఏతైనా నల్ల రాల్ల కొండల చేత చుట్టబడి ఉన్న అందమైన బాల్కొండ నిజామాబాదు జిల్లా బాల్కొండ లో (1059) లో ఊరు మధ్యన స్వయంబుగా వెలసిన "సలిగంటి" శివ ఆలయంలో సోమవారం రోజున నాగుల చవితి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. భక్తులు ఉదయం 5:00 నుండే బారులు తీసిన భక్తులు శివునికి మొక్కులతో పాటు ఒడి బియ్యాలు సమర్పించు కున్నారు. తేదీ 06-04-1960 రోజున వేప చెట్టుతో పాటు ఆలయ పున : నిర్మాణం చేసిన తర్వాత "సలిగంటి" శివా లయంగా నామకరణం చేసినట్లు "సలిగంటి" ఆలయశీ కమిటీ అధ్యక్షులు ఆరెపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఇలా ప్రతి సంవత్సరశీ "నాగుల చవితి " రోజున ఊరి ప్రజలే కాకుండా చుట్టూ ప్రక్కల ప్రజలు "నాగుల చవితి " రోజు ఉదయం 6:00 నుండే "సలి గంటి" ఆలయానికి చేరుకొని పుట్టలో పాలు పోసి శివనమా స్మరణతో ఉచ్చరిస్తూ ఉంటారని గత (05) సంవత్స రాలనుండి "నాగుల చవితి " రోజున (08) క్వింటాల్ల బియ్యం తో అన్నదానం చేస్తున్నట్లు "సలిగంటి" ఆలయశీ కమిటీ అధ్యక్షులు ఆరెపల్లి శ్రీనివాస్ తెలిపారు.

**ఈ క్షేత్రానికి ఏలా చేరుకోవాలి**

ఈ ఆలయం హైదరాబాద్ పట్టణానికి 200 కిలోమీటర్ దూరంలో హైదరా బాద్ - నాగపూర్ జాతీయ రహదారిని ఆనుకొనే బాల్కొండ ఉందని,బస్సు రవాణా సౌకర్యాలు ఉన్నాయని ఆరెపల్లి శ్రీనివాస్ తెలిపారు.

**సలిగంటి ఆలయ చరిత్ర పుట్టు పూర్వోత్తరాలు**

కొండ ఊరు (1059) ఉద్భవించినప్పుడే ఊరు మధ్య భాగంలో స్వయంబుగా వెలసిన " పెద్ద పాముపుట్ట " ఉండేదని పాద్దె రామయ్యా రోజు పుట్టలో పాలు పోస్తూ సేవ చేసుకొనే వాడని, ఒకరోజు రామయ్యకు శివుడు ప్రత్యక్షమై నా మెడలో ఉండే నాగసర్పం ఇదే పుట్టలో ఉందని తాను " సలిగంటయ్యగా " వేప చెట్టు కింద వెలుస్తున్నానని ఊరిలో ఎవరికైనా పాము కాటుకు గురైతే నా సన్నిధికి తీసుకువచ్చి పుట్ట పై వెలిసిన వేప చెట్టు ఆకుల పసరు నోటిలో పోస్తే తాను ప్రాణ గండం నుండి రక్షిస్తానని అభయం ఇవ్వడంతో పూర్వ పెద్దమనుషులు "సలిగంటి" ఆలయంగా నామకరం చేసినట్లుగ పైగా పూర్వ రోజుల్లో ఊరికి చెందిన రాజన్న అనే వ్యక్తి "నాగుల చవితి రోజున" పొలంలో వ్యవసా యం చేసుకొంటి ఉండగా అకస్మత్తుగా పాము కాటుకు గురై పోవడంతో రాజన్న అనే వ్యక్తిని " సలిగంటి ఆలయానికి తీసుక వచ్చి పుట్టపై పెరిగిన వేపచెట్టు ఆకుల పసరు చేసి రాజన్న నోట్లో వేసిన తర్వాత కొద్దిసేపటికి రాజన్న" స్పృహ" లోకి వచ్చాడని ఇదే విష యాన్ని గ్రామానికి చెందిన శ్రీ శ్రీ శ్రీ శంకరం పంతులు మాకు చెప్పడం జరిగిందని శ్రీశ్రీశ్రీ మాజీ జోషి మారుతి జోషి ద్వారా తెలిసింది. ఇంతే కాకుండా ఈ ఆలయానికి పుత్ర,పౌత్ర సంతానశీ తో పాటు కుటుంబం ఆయు: ఆరోగ్యంగా ఉండాలని ఎవరైనా మొక్కుకుంటే తప్పకుండా వారి కోరికలు "సలిగంటి" శివుడు తీరుస్తాడని నమ్మకం ఉంది. ఎంతో ప్రాముఖ్యత గల "సలి గంటి" శివాలయ విశిష్ట చరిత్ర విషయాన్ని బాల్కొండ గ్రామానికి చెందిన బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు రచించిన " అల్లకొండ ఊరు ఉద్భవం - ఐదు ఆల యాల ప్రసిద్ధి " పుస్తకములో వివరించినట్లు మాజీ వి.డి.సి అధ్యక్షులు పోతరాజు వివరించారు. ఇది ఇలా ఉండగా ఆలయ పునర్ నిర్మాణం లో భాగంగా తేదీ 06-04-1960 రోజున వేప చెట్టుతో పాటు ఆలయ పున : నిర్మాణం చేసిన తర్వాత "సలిగంటి" శివా లయంగా నామకరణం చేసినట్లు "సలిగంటి" ఆలయశీ కమిటీ అధ్యక్షులు ఆరెపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఇలా ప్రతి సంవత్సరశీ "నాగుల చవితి " రోజున ఊరి ప్రజలే కాకుండా చుట్టూ ప్రక్కల ప్రజలు "నాగుల చవితి " రోజు ఉదయం 6:00 నుండే "సలి గంటి" ఆలయానికి చేరుకొని పుట్టలో పాలు పోసి శివనమా స్మరణతో ఉచ్చరిస్తూ ఉంటారని గత (05) సంవత్స రాలనుండి "నాగుల చవితి " రోజున (08) క్వింటాల్ల బియ్యం తో అన్నదానం చేస్తున్నట్లు "సలిగంటి" ఆలయశీ కమిటీ అధ్యక్షులు ఆరెపల్లి శ్రీనివాస్ తెలిపారు.

**ఒకే సరళరేఖపై " ఓంకార రూపంలో " ప్రజ్వరిలుతున్న బాల్కొండ**

పూర్వం అల్లకుండా బాల్కొండ లో మూడు ఆలయాలు ఒకే సరళరేఖ పై ఓంకార రూపంలో వెలిశాయి ఇందులో భాగంగా బాల్కొండకు దక్షిణ భాగంలో ఎత్తైన కొండని ఆనుకొని "ఓం" కార ప్రారంభ మలుపు గీతలో శ్రీ నిమిషంభ దేవి ఆలయం (శివుడి భార్య అయిన పార్వతి దేవి ప్రతి రూపఆలయం) "ఓం" కార మధ్యస్థలి లో "సలిగంటి" శివ ఆలయంగా ఉంది. ఇక పోతే "ఓం" కార చివరి మలుపు 80 మీటర్ల వ్యవది దూరంలో శ్రీ శ్రీ హారా చారి నారాయణ స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ లలితా దేవి ఆశ్రమం ఉండటం విశేషం. ఇలా పై మూడు ఆలయాలు ఒకే సరళ రేఖ దిశలో ఓంకారం లో సృష్టి, లయ, తో పాటు శివపార్వతుల సంఘుమే అవుతుంది.

# ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట బిఆర్ఎస్ మాజీ మంత్రి,ఎమ్మెల్యే ధర్నా

**వేల్పూర్,ప్రజా జ్యోతి ఆగస్టు 17** తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలు, మహిళలు, రైతులు, వృద్ధుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను కూడా నిర్వీర్యం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వము కళ్యాణ లక్ష్మి పథకం రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలను నిరసిస్తూ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం ప్రజల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మహిళలతో కలిసి వీ=ూ కి అందజేశారు.



పేదింటి ఆడబిడ్డల వివాహ భారం తగ్గించేందుకు కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తెలంగాణలో లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచాయని వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

ఈ పథకాలు గత పదేళ్లుగా విజయవంతంగా అమలవుతున్నప్పటికీ, ప్రస్తుతం ప్రభుత్వం వారి అనుకూలమైన వ్యక్తి తో కోర్టులో కేసు వేయించి ఈ పథకాన్ని రద్దు చేయాలన్న కుట్రలు చేస్తుంది. కోర్టు కేసుల పేరుతో కాలయాపన చేయకుండా "ఈ పథకాలను కొనసాగిస్తామని ప్రభుత్వం కోర్టులో స్పష్టమైన అఫిడవిట్ ఎందుకు దాఖలు చేయడం లేదు?" అని ఆయన ప్రశ్నించారు.

వచ్చే విచారణలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా వెల్లడించి, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగిస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

కళ్యాణలక్ష్మి పథకం తొలుత ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ?50,000 సహాయంతో ప్రారంభమై, అనంతరం బీసీలతో పాటు అన్ని వర్గాల పేదలకు విస్తరించిందని వేముల గుర్తుచేశారు. ఆర్థిక సహాయాన్ని దశలవారీగా పెంచుతూ చివరకు ?1,00,116కు చేర్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డల వివాహాలకు దాదాపు ?13 వేల కోట్ల ఆర్థిక సహాయం అందించిన కేసీఆర్ ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డలకు మేనమామలా అండగా నిలిచిందని పేర్కొన్నారు.

ఎన్నికల సమయంలో కళ్యాణలక్ష్మి ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని పూర్తిగా విస్మరించిందని వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.

కళ్యాణలక్ష్మి చెక్కులు అందుకున్న ప్రతి అర్హురాలికి ఎన్నికల హామీ మేరకు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బాల్కొండ నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న సుమారు 500 మంది,ఈ ప్రభుత్వం వచ్చాక వివాహాలు చేసుకుని అర్హత పొందిన మరో 4,500 మందితో కలిపి దాదాపు 5,000 మంది ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వాల్సి ఉందని తెలిపారు.

ఒక్కొక్కరికి తులం చొప్పున సుమారు 50 కిలోల బంగారం అవుతుందని, ప్రస్తుత అంచనా విలువ ప్రకారం ఇది సుమారు ?75 కోట్ల మేరకు ఉంటుందని పేర్కొన్నారు.

ఎన్నికల సమయంలో మహిళలకు నెలకు ?2,500, రూ.500కే గ్యాస్ సిలిండర్, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, రైతులకు ఎకరానికి ?15,000 రైతు భరోసా, రూ.2 లక్షల వరకు రుణమాఫీ వంటి అనేక హామీలు ఇచ్చారని వేముల గుర్తుచేశారు.

అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీల పరిస్థితి ఏమిటో ప్రభుత్వం ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. "హామీలు ఇచ్చి ఓట్లు తీసుకోవడం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మరిచిపోవడం ప్రజలను మోసం చేయడమే" అని విమర్శించారు.

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఆసరా పెన్షన్లను ?200 నుంచి దశలవారీగా పెంచి ?2,000 వరకు అందించామని వేముల తెలిపారు. బీడీ కార్మికులకు కూడా ప్రత్యేకంగా పెన్షన్ అందించామని గుర్తుచేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్‌ను ?4,000 చేస్తామని హామీ ఇచ్చినా, దాని అమలుపై స్పష్టత లేదన్నారు. కొత్తగా అర్హత పొందిన వృద్ధులు, బీడీ కార్మికులు తదితరులకు పెన్షన్లు మంజూరు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.

గర్భిణులు, బాలింతలు,శిశువుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేసీఆర్ ప్రభుత్వం కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లు వంటి కార్యక్రమాలను అమలు చేసిందని వేముల తెలిపారు. అలాగే ప్రజలకు విస్తృతంగా ఉపయోగపడిన కంటి వెలుగు కార్యక్రమాన్ని కూడా ప్రస్తావిస్తూ, ఇలాంటి పథకాలను ప్రభుత్వం ఆపివేసిందని, వీటి పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిగా చేస్తామని హామీ ఇచ్చి, అనేక మంది రైతులకు ఇంకా పూర్తి ప్రయోజనం అందలేదని,ఎకరానికి ?15,000 రైతు భరోసా హామీని అమలు చేయాలని, రైతులకు సకాలంలో ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోళ్లలో నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయడం, అలాగే సన్న వడ్లు అందులో ప్రభుత్వం సూచించిన సన్న రకాలు మాత్రమే పడించలన్న ప్రభుత్వ నిర్ణయం వల్ల రైతులకు నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. దీనివల్ల 500 బోనస్ ఇచ్చే పథకాన్ని ఎగొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుంది.

ఎరువుల పంపిణీలో యాప్ విధానం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, యూరియా కోసం రాష్ట్ర ప్రభుత్వం మండల యూనిట్ చేస్తే, బీజేపీ కేంద్ర ప్రభుత్వం జిల్లా యూనిట్ చేసిందని దీనివల్ల రైతు జిల్లాలో దూరం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడటం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు.

వ్యవసాయ విద్యుత్‌పై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు నిరంతర విద్యుత్ అందించామని, ప్రస్తుతం వ్యవసాయానికి కూడా సక్రమంగా విద్యుత్ సరఫరా కావడం లేదని వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. గ్రామాల్లో గృహ విద్యుత్ సరఫరాలోనూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కుటుంబం మొత్తం భూములు దోచుకుంటుంటే ఇక్కడ నియోజకవర్గం లో ప్రభుత్వ కార్యాలయాలను కాంగ్రెస్ కార్యకర్తలు పంచుకొని దోచుకుంటానున్నారు అని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి డబ్బులు దోచుకోవడం పై శ్రద్ధ పెట్టింది అని, కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది అనడానికి మీ కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వాఖ్యలు నిదర్శనం అని ఎమ్మెల్యే అన్నారు. తహశీల్దార్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లలో అధికార పార్టీకి చెందిన నాయకులు, పైరవీకారుల జోక్యం పెరిగిందని విమర్శించారు.

నియోజకవర్గాల్లో ఇసుక, మొరం, గుట్టలు వంటి సహజ వనరుల దుర్వినియోగం జరుగుతోందని వేముల ఆరోపించారు.

ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవ చేసే కేంద్రాలుగా ఉండాలి తప్ప, రాజకీయ పైరవీలకు వేదికలుగా మారకూడదని స్పష్టం చేశారు.

పేదల హక్కులు అడిగితే లాఠీచార్జ్ చేయడం సరికాదు

కళ్యాణలక్ష్మి, తులం బంగారం వంటి హామీలను అమలు చేయాలని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల కేసులు పెట్టారు అని వేముల అన్నారు.

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలి.

కోర్టులో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా వెల్లడించి, పథకాల కొనసాగింపుపై అఫిడవిట్ దాఖలు చేయాలి.

ఎన్నికల హామీ మేరకు కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం అందించాలి.

బాల్కొండ నియోజకవర్గంలోని సుమారు 5,000 మంది అర్హులైన ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వాలి.

మహిళలకు, రైతులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. పేదలు, మహిళలు, రైతులు, వృద్ధుల సంక్షేమాన్ని కాపాడేందుకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా తన ఎన్నికల హామీలను అమలు చేసి, పేదల సంక్షేమ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

కళ్యాణలక్ష్మి సహా పేదల హక్కులను కాపాడే వరకు పోరాటం ఆగదని, ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలను సమీకరించి ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వేముల ప్రశాంత్ రెడ్డి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో స్థానికప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వతంత్ర దినోత్సవ వేడుకలకుహాజరుకాని అంగన్వాడీ టీచర్‌కు నోటీస్





నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలో కిషన్ తాండ లో చోటుచేసుకుంది 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కిషన్ తాండ అంగన్వాడీ కేంద్రంలో జాతీయ పతాకాన్ని ఎగురవేయకుండా కేంద్రాన్ని మూసి ఉంచిన ఘటనపై సంబంధిత అంగన్వాడీ టీచర్‌కు అంగన్వాడి సూపర్వైజర్ మంజుల అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులను పిలిచి విచారించి తల్లిదండ్రుల సమాచారాన్ని తీసుకొని అంగన్వాడి టీచర్కు నోటీస్ జారీ చేయడం జరిగింది స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆధ్వర్యంలోని అంగన్వాడీ కేంద్రాల్లో జాతీయ పతాకావిష్కరణతో పాటు వేడుకలు నిర్వహించాలని అధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగింది అయితే ఓ అంగన్వాడీ కేంద్రంలో పతాకావిష్కరణ నిర్వహించకుండా కేంద్రాన్ని మూసి ఉంచినట్లు అధికారుల దృష్టికి వచ్చింది. ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణించిన అంగన్వాడీ సూపర్వైజర్ సంబంధిత టీచర్‌కు వివరణ కోరుతూ నోటీస్ జారీచేయడం జరిగింది. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో నిర్లక్ష్యం ఎందుకు జరిగిందో వివరణ ఇవ్వాలని నోటీస్‌లో పేర్కొన్నట్లు సమాచారం. ఈ ఘటనపై ఉన్నతాధికారులు కూడా దృష్టి సారించి, ప్రభుత్వ ఆదేశాలను పాటించడంలో నిర్లక్ష్యం వహించిన అంగన్వాడీ టీచర్ సిబ్బందిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# నాగపంచమి, గరుడ పంచమి సందర్భంగా మహిళలు భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు..




**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 17..** బోధన్ పట్టణంలోని ఏక చక్ర నగర్ లో మందిరంలో నాగ పంచమి సందర్భంగా మహిళలు తను కోరుకున్న ముక్కులు ప్రతి సంవత్సరం సంతాన నాగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి పాలు తీపి నైవేద్యం పెట్టి అమ్మవారికి పూజలు చేసుకుంటారు గుమ్ముల అశోక్ రెడ్డి కౌన్సిలర్ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. ఆలయ 15వ. వార్డు ఏకచక్రనగర్‌లో సోమవారం శ్రావణమాస పంచమి సందర్భంగా శ్రీ సంతాన నాగమ్మ ఆలయంలో నాగపంచమి, గరుడ పంచమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీమతి పద్మ శరత్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ శరత్‌రెడ్డి, బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, వార్డు కౌన్సిలర్ గుమ్ముల అశోక్‌రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణ ప్రజలకు నాగపంచమి, గరుడ పంచమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. నాగపంచమి సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు ఆలయానికి తరలివచ్చి నాగదేవతకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి.

# బోధన్ శివ లయంలో శ్రావణమాస మొదటి సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు..



**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 15...** శ్రావణమాస తొలి సోమవారం.. శివనామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం బోధన్: పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ ఏకచక్రేశ్వరాలయంలో శ్రావణమాస తొలి సోమవారం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, బిల్వార్చనలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. శ్రావణమాస తొలి సోమవారం కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. వేదపండితులు శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. శ్రావణమాసంలో పరమశివుడిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ద్వారా కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సౌభాగ్యం కలగాలని భక్తులు ప్రార్థించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలి

-మొదటిపేజీ తరువాయి

అందజేశారు.
పేదింటి ఆడబిడ్డల వివాహ భారం తగ్గించేందుకు కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తెలంగాణలో లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచాయని మండల నాయకులు అన్నారు
ఈ పథకాలు గత పదేళ్లుగా విజయవంతంగా అమలవుతున్నప్పటికీ, ప్రస్తుతం ప్రభుత్వం వారి అనుకూలమైన వ్యక్తి తో కోర్టులో కేసు వేయించి ఈ పథకాన్ని రద్దు చేయాలన్న
కుట్రలు చేస్తుంది.కోర్టు కేసుల పేరుతో కాలయాపన చేయకుండా "ఈ పథకాలను కొనసాగిస్తామని ప్రభుత్వం కోర్టులో స్పష్టమైన అఫిడవిట్ ఎందుకు దాఖలు చేయడం లేదు?" అని ఆయన రాష్ట్ర నాయకులు అన్నారు
వచ్చే విచారణలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా వెల్లడించి, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగిస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు.
కళ్యాణలక్ష్మి పథకం తొలుత ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ?50,000 సహాయంతో ప్రారంభమై, అనంతరం బీసీలతో పాటు అన్ని వర్గాల పేదలకు విస్తరించిందని మండల నాయకులు గుర్తుచేశారు.
ఆర్థిక సహాయాన్ని దశలవారీగా పెంచుతూ చివరకు ?1,00,116కు చేర్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు.
రాష్ట్రవ్యాప్తంగా సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డల వివాహాలకు దాదాపు ?13 వేల కోట్ల ఆర్థిక సహాయం అందించిన కేసీఆర్ ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డలకు మేనమామలా అండగా నిలిచిందని పేర్కొన్నారు.
ఎన్నికల సమయంలో కళ్యాణలక్ష్మి ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని పూర్తిగా విస్మరించిందని మండల నాయకులు విమర్శించారు.
కళ్యాణలక్ష్మి చెక్కులు అందుకున్న ప్రతి అర్హురాలికి ఎన్నికల హామీ మేరకు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.
గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న సుమారు 500 మంది,ఈ ప్రభుత్వం వచ్చాక వివాహాలు చేసుకుని అర్హత పొందిన మరో 3500 మందితో కలిపి దాదాపు 3000 మంది ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వాల్సి ఉందని తెలిపారు.
ఒక్కొక్కరికి తులం చొప్పున సుమారు 50 కిలోల బంగారం అవుతుందని, ప్రస్తుత అంచనా విలువ ప్రకారం ఇది సుమారు ?75 కోట్ల మేరకు ఉంటుందని పేర్కొన్నారు.
ఎన్నికల సమయంలో మహిళలకు నెలకు ?2,500, రూ.500కే గ్యాస్ సిలిండర్, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, రైతులకు ఎకరానికి ?15,000 రైతు భరోసా, రూ.2 లక్షల వరకు రుణమాఫీ వంటి అనేక హామీలు ఇచ్చారని మండల నాయకులు గుర్తుచేశారు.
అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీల పరిస్థితి ఏమిటో ప్రభుత్వం ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.
"హామీలు ఇచ్చి ఓట్లు తీసుకోవడం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మరిచిపోవడం ప్రజలను మోసం చేయడమే" అని విమర్శించారు.
కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఆసరా పెన్షన్లను ?200 నుంచి దశలవారీగా పెంచి ?2,000 వరకు అందించామని మండల నాయకులుతెలిపారు. బీడీ కార్మికులకు కూడా ప్రత్యేకంగా పెన్షన్ అందించామని గుర్తుచేశారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్‌ను ?4,000 చేస్తామని హామీ ఇచ్చినా, దాని అమలుపై స్పష్టత లేదన్నారు.కొత్తగా అర్హత పొందిన వృద్ధులు, బీడీ కార్మికులు తదితరులకు పెన్షన్లు మంజూరు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.
గర్భిణులు, బాలింతలు,శిశువుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేసీఆర్ ప్రభుత్వం కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లు వంటి కార్యక్రమాలను అమలు చేసిందని మండల నాయకులు తెలిపారు.
అలాగే ప్రజలకు విస్తృతంగా ఉపయోగపడిన కంటి వెలుగు కార్యక్రమాన్ని కూడా ప్రస్తావిస్తూ, ఇలాంటి పథకాలను ప్రభుత్వం ఆపివేసిందని, వీటి పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిగా చేస్తామని హామీ ఇచ్చి, అనేక మంది రైతులకు ఇంకా పూర్తి ప్రయోజనం అందలేదని,ఎకరానికి ?15,000 రైతు భరోసా హామీని అమలు చేయాలని, రైతులకు సకాలంలో ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.ధాన్యం కొనుగోళ్లలో నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయడం, అలాగే సన్న వడ్లు అందులో ప్రభుత్వం సూచించిన సన్న రకాలు మాత్రమే పడించలన్న ప్రభుత్వ నిర్ణయం వల్ల రైతులకు నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. దీనివల్ల 500 బోనస్ ఇచ్చే పథకాన్ని ఎగొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుంది.

ఎరువుల పంపిణీలో యాప్ విధానం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, యూరియా కోసం రాష్ట్ర ప్రభుత్వం మండల యూనిట్ చేస్తే, బీజేపీ కేంద్ర ప్రభుత్వం జిల్లా యూనిట్ చేసిందని దీనివల్ల రైతు జిల్లాలో దూరం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడటం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు.
వ్యవసాయ విద్యుత్‌పై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలి.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు నిరంతర విద్యుత్ అందించామని, ప్రస్తుతం వ్యవసాయానికి కూడా సక్రమంగా విద్యుత్ సరఫరా కావడం లేదని వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు.గ్రామాల్లో గృహ విద్యుత్ సరఫరాలోనూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కుటుంబం మొత్తం భూములు దోచుకుంటుంటే ఇక్కడ నియోజకవర్గం లో ప్రభుత్వ కార్యాలయాలను కాంగ్రెస్ కార్యకర్తలు పంచుకొని దోచుకుంటానున్నారు అని అన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి డబ్బులు దోచుకోవడం పై శ్రద్ధ పెట్టింది అని, కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది అనడానికి మీ కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వాఖ్యలు నిదర్శనం అని ఎమ్మెల్యే అన్నారు.
తహశీల్దార్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లలో అధికార పార్టీకి చెందిన నాయకులు, పైరవీకారుల జోక్యం పెరిగిందని విమర్శించారు.
నియోజకవర్గాల్లో ఇసుక, మొరం, గుట్టలు వంటి సహజ వనరుల దుర్వినియోగం జరుగుతోందని మండల నాయకులు ఆరోపించారు.
ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవ చేసే కేంద్రాలుగా ఉండాలి తప్ప, రాజకీయ పైరవీలకు వేదికలుగా మారకూడదని స్పష్టం చేశారు.
పేదల హక్కులు అడిగితే లాఠీచార్జ్ చేయడం సరికాదు
కళ్యాణలక్ష్మి, తులం బంగారం వంటి హామీలను అమలు చేయాలని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల కేసులు పెట్టారు అని మండల నాయకులు అన్నారు.

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలి.
కోర్టులో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా వెల్లడించి, పథకాల కొనసాగింపుపై అఫిడవిట్ దాఖలు చేయాలి.
ఎన్నికల హామీ మేరకు కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం అందించాలి.
సుమారు 3000 మంది అర్హులైన ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వాలి.
మహిళలకు, రైతులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలనీ డిమాండ్ చేసారు.పేదలు, మహిళలు, రైతులు, వృద్ధుల సంక్షేమాన్ని కాపాడేందుకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని మండల నాయకులు స్పష్టం చేశారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా తన ఎన్నికల హామీలను అమలు చేసి, పేదల సంక్షేమ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు.
కళ్యాణలక్ష్మి సహా పేదల హక్కులను కాపాడే వరకు పోరాటం ఆగదని, ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలను సమీకరించి ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మండల నాయకులు హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో స్థానికప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌పై బీఆర్ఎస్ ఆగ్రహం

**పేదల సంక్షేమంతో చెలగాటమాడితే సహించం: బీఆర్ఎస్ హెచ్చరిక**



**తాండూర్:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక, గతంలో అమలులో ఉన్న సంక్షేమ పథకాలను సైతం కొనసాగించలేని దుస్థితికి చేరిందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కొత్త పథకాలు ప్రారంభించడం చేతకాకపోగా.. పేదలకు అండగా ఉన్న పథకాలకు కూడా ఎసరు పెట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు సోమవారం తాండూర్ మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలు భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం తాండూర్ ఐబీ జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఎంతో అండగా నిలిచాయని తెలిపారు. అలాంటి పథకాలను మరింత బలోపేతం చేయాల్సింది పోయి వాటిని నిలిపివేసే కుట్రలు చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఉన్న పథకాన్ని కూడా సక్రమంగా కొనసాగించలేని పరిస్థితికి రావడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను నిలిపివేస్తే పేద కుటుంబాలపై ఆర్థిక భారం పెరిగి, ఆడపిల్లల పెళ్లిళ్లు మరింత భారంగా మారతాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కదానినీ పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోతోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. కొత్త పింఛన్లు మంజూరు చేయకుండా రేపు.. మాపు అంటూ కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాటలతో కాలం వెళ్లదీస్తున్న ప్రభుత్వం.. గతంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను మాత్రం నిర్వీర్యం చేయాలని చూస్తోందని విమర్శించారు.రైతు బీమా విషయంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. కనీస ప్రీమియం చెల్లించకుండా రైతు కుటుంబాలకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాలను కొనసాగించామని.. ప్రస్తుత ప్రభుత్వం మాత్రం పేదలు, రైతులకు అండగా ఉన్న పథకాలను ఒక్కొక్కటిగా నీరుగారుస్తోందని విమర్శించారు.పేదల సంక్షేమంతో చెలగాటమాడితే చూస్తూ ఊరుకోం. సంక్షేమ పథకాలను నిలిపివేస్తే ప్రజల తరఫున బీఆర్ఎస్ మరింత పెద్ద ఎత్తున పోరాటం చేస్తుంది అని నాయకులు హెచ్చరించారు.ధర్నా, రాస్తారోకో అనంతరం బీఆర్ఎస్ నాయకులు మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ ప్రజా ఫిర్యాదుల విభాగంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను వెంటనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బ దత్తుమూర్తి, నాయకులు పూసాల ప్రణయ్ కుమార్, మంగపతి సురేష్ బాబు, గట్టు సంతోష్ కుమార్, ఎలుక రామచందర్, మాసాడి శ్రీరాములు, బోడ సతీష్, జాడి పోశం, అడ్వాల సత్యనారాయణ, బాబుఖాన్, ఇక్బాల్, చింటూ, దుగ్యాల ప్రదీప్ రావు, క్రాంతి కుమార్, శ్రీనివాస్, చోదన్, కోల జ్యోతి, ఎరుకల రాజమణి, గుండేటి లక్ష్మితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు తూట్లు పొడిచే కుట్ర

**నరదాసు లక్ష్మణ్‌రావు**

**కరీంనగర్** కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు చట్టబద్ధత లేకుండా చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ ఎమ్మెల్సీ నరదాసు లక్ష్మణ్‌రావు ఆరోపించారు. తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని అమలు చేయలేక పథకాలపై హైకోర్టులో కేసులు వేయించి స్టే వచ్చేలా చేసిందని విమర్శించారు. బీఆర్ఎస్ రాష్ట్ర పిలుపు మేరకు, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆదేశాలతో నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నరదాసు లక్ష్మణ్‌రావు, చల్ల హరిశంకర్ తదితరులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు చట్టబద్ధత కల్పిస్తూ రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక బిల్లు ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, మహిళా శ్రేణులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కరీంనగర్ :** నగరంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. 3వ డివిజన్ విద్యారణ్యపురిలో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు, 23వ డివిజన్ బాలాజీనగర్‌లో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి, నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్య సౌకర్యాల మెరుగుదలే లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కార్పొరేటర్లు సాదినేని లావణ్య మునిందర్, గుమ్మడి రాజ్‌కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, వరాల నర్సింగం, మున్సిపల్ అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## సంతలో మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలి

**అధికారులకు బీజేపీ వినతి..**

**తాండూర్** మండల కేంద్రంలోని బుధవారం కూరగాయల సంత వద్ద ప్రజల సౌకర్యార్థం మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ తాండూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల అభివృద్ధి అధికారి, మండల తహసీల్దార్ లకు వినతిపత్రం అందజేశారు.ప్రతి వారం నిర్వహించే బుధవారం కూరగాయల సంతకు తాండూర్ మండలంతో పాటు చుట్టుపక్కల మండలాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు కూరగాయల కొనుగోలు, విక్రయాల కోసం వస్తుంటారని బీజేపీ నాయకులు తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత పాలకులు, అధికారులపై ఉందని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంత ప్రాంగణంలో తక్షణమే పబ్లిక్ టాయిలెట్లను నిర్మించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా శనివారం కూరగాయల సంత వద్ద ఇప్పటికే నిర్మిస్తున్న మూత్రశాలలు, మరుగుదొడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని, లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దూడపాక భరత్ కుమార్, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, సీనియర్ నాయకులు పులగం తిరుపతి, యంగార్ తుకారం, జిల్లా కార్యవర్గ సభ్యుడు సిద్ధం మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ కామెర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి రద్దు కై కాంగ్రెస్ కుట్ర.

**కొడిమ్యాల :** జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని కొడిమ్యాల మండలంలో సోమవారం రోజున చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పథకాలను తొలగించే కుట్రలను మానుకోవాలని కొడిమ్యాల మండల తహసిల్దార్ నరేష్ కు వినతి పత్రం అందజేశారు.. ×అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లపై × హైకోర్టు గడువు ఇచ్చిన ప్రభుత్వం ఎందుకు కౌంటర్ దాఖలు చేయలేదన్నారు..×× కోర్టు సాకులతో ఎత్తివేతకు ప్లాన్ చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ కు మహిళలే కర్రు కాల్చి వాత పెట్టే రోజులు రానున్నాయని జోష్యం చెప్పారు..× 2014 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు మానవీయ కోణంలో భారతదేశంలో ఎక్కడా లేని విధంగా పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు ఆడపిల్ల పెళ్లిభారం కాకూడదని మేనమామ గా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లను ప్రవేశపెట్టిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. కెసిఆర్ గారి నాయకత్వంలో దాదాపు 13 లక్షల మందికి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లు అందజేసి చరిత్రలో నిలిచారన్నారు తులం బంగారం ఇవ్వవలసి వస్తుందని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను తీసేసే కుట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది అన్నారు ఇప్పటికైనా పథకాలపై నిర్లక్ష్యం వీడి పెండింగ్ లో ఉన్న కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లను పేదింటి ఆడబిడ్డలకు అందించాలని అన్నారు హైకోర్టు సాకుతో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలను ఎత్తివేతకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేస్తుందన్నారు హైకోర్టు గడువు ఇచ్చినా కూడా కౌంటర్ దాఖలు చేయని అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు.

## ఘనంగా నాగుల పంచమి

**తాండూర్** నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఐబీ తాండూర్‌లో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచే మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పుట్టల వద్దకు చేరుకున్నారు. పుట్టలకు పసుపు, కుంకుమలతో పూజలు చేసి, నాగదేవతకు పాలు పోశారు.కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నాగదేవతను ప్రార్థించారు. కొందరు భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. నాగుల పంచమి సందర్భంగా పుట్టల వద్ద భక్తుల సందడి నెలకొంది. సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.నాగుల పంచమి రోజున నాగదేవతను పూజించడం ఆనవాయితీగా వస్తుందని భక్తులు తెలిపారు. పండుగ సందర్భంగా ఐబీ తాండూర్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## పోలీసుల కారులో గంజాయి అంతా అబద్ధం

**ఒంగోలు** దర్శి నియోజకవర్గ పరిధిలో పోలీసు వాహనంలో గంజాయి లభ్యమైందన్న వార్తలపై దర్శి డిఎస్పి బాలమురళీకృష్ణ స్పందించారు. అంతా అబద్ధమని అన్నారు. సంతనూతలపాడు మరియు మల్లవరం ఎస్ఐలు సాయంత్రం వేళ ప్రయాణిస్తుండగా, ధర్మవరం దాటిన తర్వాత రోడ్డు పక్కన ఒక వ్యక్తి టూ వీలర్తో అనుమానాస్పదంగా కనిపించాడు. పోలీసులను చూసి ఆ వ్యక్తి తన వద్ద ఉన్న ఒక మూటను రోడ్డుపైనే వదిలేసి ద్విచక్రవాహనంపై పరారయ్యాడు. పోలీసులు కారు దిగి చూడగా ఆ మూటలో సుమారు 2 కేజీల గంజాయి, ఒక మందు బాటిల్ ఉన్నాయి. గంజాయితో పారిపోతున్న వ్యక్తిని వెంటాడే క్రమంలో పోలీసులు తమ కారు వేగం పెంచారు. ఈ క్రమంలో ఎదురుగా వచ్చిన ఒక బైక్ను తప్పించబోయి, కారు ఒక ఆటోను బలంగా ఢీకొట్టింది. ఆటోలో ఉన్న నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే ఎస్ఐలు క్షతగాత్రుల ప్రాణరక్షణకు ప్రాధాన్యతనిచ్చారు. 108 అంబులెన్స్కు సమాచారం అందించి, ప్రైవేటు వాహనంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలైన ఒక మహిళను మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిఫర్ చేశారు. "ఈ ఘటనలో పోలీసులకు గంజాయి విక్రయాలతో ఎలాంటి సంబంధం లేదు. నేరస్థుడిని పట్టుకునే క్రమంలోనే వేగంగా వెళ్లడం వల్ల దురదృష్టవశాత్తు ఆటోను ఢీకొనడం జరిగింది. పారిపోయిన వ్యక్తిపై కేసు నమోదు చేసి సమగ్ర విచారణ జరుపుతామని వెల్లడించారు.

# అలా చేస్తే కెరీర్ వేరేలా ఉండేది



'డాక్టర్ కావాలనుకొని యాక్టర్ అయ్యాను' అని చాలామంది హీరోయిన్లు చెబుతుంటారు. సాయిపల్లవి, శ్రీలీల లాంటి హీరోయిన్లయితే.. డాక్టర్ చదివి కూడా యాక్టర్లయిపోయారు. మలయాళ మందారం ఐశ్వర్య లక్ష్మి కూడా వారి దారిలోనే డాక్టర్ చదివి యాక్టరై విజయాలను అందుకుంటున్నది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'అనుకున్నది జరక్కపోవడమే జీవితం. నన్ను డాక్టర్‌గా చూడాలని మా అమ్మానాన్నల కోరిక. నేను కూడా కష్టపడి హౌస్ సర్జన్ చేశాను. ప్రాక్టీస్ మొదలుపెడితే నా కెరీర్ వేరేలా ఉండేదేమో. కానీ నేను అనుకోకుండా మోడలింగ్ వైపు మళ్లాను. తర్వాత సినిమా పిలిచింది. తొలినాళ్లలో అమ్మానాన్నకు నా ప్రవర్తన మింగుడు పడలేదు. విజయాలు రావడం, నా నటనను అంతా మెచ్చుకోవడం.. ఇవన్నీ చూసి వాళ్లు కూడా సైలెంట్ అయిపోయారు' అంటూ ఐశ్వర్య లక్ష్మి చెప్పుకొచ్చింది. సాయిదుర్గతేజ్‌కు జోడీగా ఆమె నటించిన 'సంబరాల ఏటిగట్టు' సినిమా త్వరలోనే విడుదల కానున్నది.




# యథార్థ సంఘటనలతో..!

సాగ్రాట్, డీమోన్ పవన్, లిఖిత ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'సాం3'. కృష్ణమాయ దర్శకత్వంలో వి.విజయ నిర్మిస్తున్నారు. త్వరలో విడుదలకానుంది.. ఆదివారం టీజర్‌ను రిలీజ్ చేశారు. యథార్థ సంఘటనల ఆధారంగా సరికొత్త కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించామని దర్శకుడు తెలిపారు. ఈ సినిమాలో తాను త్రివిక్రమరాజు అనే వైవిధ్యమైన పాత్రలో కనిపిస్తానని హీరో సాగ్రాట్ తెలిపారు. భారీ స్థాయిలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నామని నిర్మాత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిగ్‌బాస్ సెలబ్రిటీలు పాల్గొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: సాయికార్తీక్, దర్శకత్వం: కృష్ణమాయ.

# నాన్‌స్టాప్‌గా 'రాపో23'

హీరో రామ్ పోతినేని స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న తాజా చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. 'రాపో23' వర్కింగ్ టైటిల్‌తో సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవలే పుదుచ్చేరి శివార్లలో 24 గంటల పాటు నిర్విరామంగా ఈ సినిమా షూటింగ్‌ను జరిపారు. హీరోగా, దర్శకుడిగా ఈ సినిమా కోసం రామ్ ఎంతగానో శ్రమిస్తున్నారని, ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారని యూనిట్ వర్గాలు తెలిపాయి. 'పుదుచ్చేరిలో వేసిన భారీ సెట్‌లో తొమ్మిది రోజుల పాటు షూటింగ్ జరిపాం. ఇటీవల వర్షాల కారణంగా షెడ్యూల్‌కు బ్రేక్‌పడింది. త్వరలో మళ్లీ షూటింగ్‌ను మొదలుపెడతాం' అని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: సామ్ సీఎస్, నిర్మాత:కృష్ణ పోతినేని.



# కాంబినేషన్ సెట్?



నాగచైతన్య హీరోగా నటించిన తాజా సినిమా 'వృషకర్మ'. నాగచైతన్య కెరీర్‌లోని ఈ 24వ చిత్రం డిసెంబరులో విడుదల కానుందట. 'వృషకర్మ' తర్వాత నాగచైతన్య హీరోగా నటించబోయే సినిమాకు క్లాక్స్, బోయపాటి శ్రీను, శివ నిర్వాణ, పీఎస్ మిత్రన్ వంటి దర్శకుల పేర్లు వినిపించినప్పటికీ ఎవరూ ఫైనలైజ్ కాలేదు. తాజాగా దర్శకుడు వెంకీ అట్లూరి పేరు తెరపైకి వచ్చింది. 'సార్, లక్కీభాస్కర్, విశ్వనాథ్ అండ్ సన్స్ '.. ఇలా వరుస హిట్ చిత్రాలతో దూసుకెళుతోన్న వెంకీ అట్లూరి డైరెక్షన్ లో నాగచైతన్య ఓ సినిమా చేయనున్నారనే టాక్ ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే.. నాగచైతన్య 25వ సినిమాకు దర్శకత్వం వహించే చాన్స్ వెంకీ అట్లూరికి లభించినట్లే. మరి.. ఈ కాంబినేషన్ సెట్ అవుతుందా? లెట్స్ వెయిట్ అండ్ సీ. ఈ సంగతి ఇలా ఉంచితే... నాగచైతన్యతో తాను ఎప్పుడో ఒక సినిమా చేయాల్సిందని, తన డైరెక్షన్ లో వచ్చిన కొన్ని సినిమాల కథలను నాగచైతన్యకు వినిపించానని, వివిధ కారణాల వల్ల సినిమా చేయడం కుదర్లేదని గతంలో ఓ ఇంటర్వ్యూలో వెంకీ అట్లూరి పేర్కొన్నారు.




# నవంబర్‌లో యాక్షన్ షురూ?

అల్లు అర్జున్‌తో లోకేష్ కనకరాజ్ సినిమా ప్రకటన వెలువడిన నాటి నుంచి అభిమానులు ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ అప్‌డేట్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'పుష్ప' ఫ్రాంచైజీ సినిమాలతో బన్నీ ఇమేజ్ తారాస్థాయికి చేరింది. మరోవైపు యాక్షన్, మాఫియా కథాంశాలతో వరుస హిట్స్ అందిస్తూ సరికొత్త ట్రెండ్ క్రియేట్ చేశారు దర్శకుడు లోకేష్ కనకరాజ్. దాంతో వీరిద్దరి కాంబినేషన్ సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ సినిమా కోసం లోకేష్ కనకరాజ్ తన పంథాకు భిన్నంగా వినూత్న కథాంశాన్ని సిద్ధం చేస్తున్నారని, పౌరాణిక..ఫాంటసీ అంశాలు కలబోసిన కథ ఇదని వార్తలొస్తున్నాయి. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమా నవంబర్‌లో సెట్స్‌మీదకు రానుందని తెలిసింది. బాలీవుడ్‌కి చెందిన ఓ అగ్ర హీరో ఈ సినిమాలో నటించనున్నారనే టాక్ కూడా వినిపిస్తున్నది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967